HICON SERIES

CLASS 4 TELUGU

తెలుగు వెలుగు 4

LESSON 6






CLICK HERE TO ACTIVATE

LESSON
PART 1

# 6 చిన్న పక్షి

- నాళం కృష్ణారావు



1. పుడమిపై నేను పుట్టిన మొదటినాడు
ఉంటి హాయిగ నొక చిన్న యింటి యందు
విశ్వమంతయు నపుడు భావించి యుంటి
గుండ్ర మగు చిన్న తెల్లని గుల్ల యంచు



2. కొన్ని నాళ్ళకు నొక చిన్న గూటి నుంటి
హాయిగా తల్లి రెక్కల యండ జేరి
విశ్వమంతయు నపుడు భావించి యుంటి
గడ్డి పోచలచే గప్ప బడ్డ దనుచు



3. ఒక్క దినమున నా గూటి నుండి వెడలి
అవల నేమున్నదో చూడ నరిగి యుంటి
విశ్వమంతయు నపుడు భావించి యుంటి
పసరుటాకులచే గప్ప బడిన దనుచు



4. గగన మెగసితి తుదకెట్లో తెగువ జేసి
అపుడు కనుపట్టె జగమెల్ల నద్భుతముగ
అకట ! ఇన్నాళ్ళు గ్రుడ్డి నై యరయనైతి
సృష్టి మహిమంబు నహహ వర్ణింపవశమె

## భావం

భూమి మీద నేను పుట్టిన మొదటినాడు ఒక చిన్న ఇంటిలో ఉన్నాను. అపుడు లోకాన్ని చూసి గుండ్రంగా ఉన్న తెల్లని గుల్ల అని భావించాను. కొన్ని రోజులకు ఒక చిన్న గూటిలో తల్లి రెక్కల క్రింద హాయిగా ఉన్నాను. అక్కడి నుండి చూచి లోకం గడ్డిపోచలచే కప్పబడి వుందని భావించాను.

ఒకరోజు గూడు బయటకు వెళ్ళి చూశాను. లోకం పచ్చని ఆకులచే కప్పబడి వుంది అని అనిపించింది. సాహసం చేసి ఆకాశానికి ఎగిరాను. అప్పుడు తెలిసింది ప్రపంచం ఎంత అద్భుతమైనదో ! ఇన్నాళ్ళు కళ్ళు లేని దానిలా ఉన్నాను. సృష్టి అందాలు వర్ణించడం ఎవరి వల్లా కాదు కదా ! (అని చిన్న పక్షి అనుకుంది).

# అభ్యాసం

## I. అర్థాలు

| | | | | | |
|---|---|---|---|---|---|
| పుడమి | = | భూమి | ఎగసితి | = | ఎగిరాను |
| విశ్వం | = | లోకం | తుదకు | = | చివరకు |
| గూడు | = | పక్షి గృహము | తెగువ | = | సాహసము |
| వెడలి | = | వెళ్ళి | జగం | = | ప్రపంచం |
| అవల | = | ఆ ప్రక్కన | సృష్టి | = | ప్రకృతి |
| దినము | = | రోజు | మహిమ | = | గొప్పతనం |
| పసరు | = | ఆకుపచ్చని | వర్ణించు | = | పొగడు |
| గగనం | = | ఆకాశం | | | |

## II. పదజాలం

**(అ) ఈ క్రింది వాటికి వ్యతిరేక పదాలు రాయండి.**

1. పుట్టిన × ______________
2. చిన్న × ______________
3. అవల × ______________
4. తుదకు × ______________

**(ఆ) బహు వచనాలు రాయండి.**

1. పక్షి – ______________
2. పోచ – ______________
3. ఆకు – ______________
4. రోజు – ______________

**(ఇ) క్రింది పదాలు ఉపయోగించి సొంత వాక్యాలు రాయండి.**

1. అద్భుతముగ : ______________________________
2. మహిమ : ______________________________
3. పసరుటాకులు : ______________________________
4. తెగువ : ______________________________

**(ఈ) జతపరచండి.**

| | | |
|---|---|---|
| 1. గగనం | ( ) | (క) భూమి |
| 2. విశ్వం | ( ) | (గ) గొప్పదనం |
| 3. పుడమి | ( ) | (చ) లోకం |
| 4. మహిమ | ( ) | (జ) ఆకాశం |

## III. ప్రశ్నావళి

**(అ) ఈ క్రింది ప్రశ్నలకు ఒకటి లేక రెండు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. చిన్న పక్షి పుట్టిన తొలిరోజుల్లో విశ్వం ఏ విధంగా కనిపించింది ?
2. చిన్న పక్షి గూటినుండి చూసినపుడు, ప్రపంచం ఏ విధంగా ఉందని భావించింది ?
3. గూటినుండి బయటకు వెళ్ళి చూస్తే విశ్వం ఎలా ఉంది ?
4. ఆకాశానికి ఎగిరి చూసినపుడు చిన్న పక్షికి ప్రపంచం ఎలా ఉందనిపించింది ?

**(ఆ) ఈ క్రింది ప్రశ్నలకు ఐదు లేక ఆరు వాక్యాలలో జవాబులు రాయండి.**

1. "సృష్టి గొప్పదనం వర్ణించలేనిది" అని చిన్న పక్షి ఎందుకు అనుకుంది ?
2. మీరు చూసిన ఒక అందమైన ప్రదేశాన్ని వర్ణిస్తూ రాయండి.

## IV. వ్యాకరణం

**(అ) ఈ క్రింది వాక్యాలలోని విశేషణాలను గుర్తించి వాటి క్రింద గీత గీయండి.**

1. తేనెకంటే తెలుగు భాష తీయనైనది.
2. కాకరకాయ చేదు, ప్రమాదకరమైన షుగరు వ్యాధిని తగ్గిస్తుంది.
3. నల్లటి గేదె చేలో మేస్తున్నది.
4. మనది విశాల దేశం.
5. నేను అందంగా ఉన్న రామచిలుకను చూశాను.

**ఈ క్రింది వాక్యాలను చదవండి.**

1. రవి అన్నం తిన్నాడు.
2. రాగిణి సినిమా చూస్తున్నది.
3. పిల్లలు ఇంటికి వెళుతున్నారు.
4. రైతు పొలం దున్నుతున్నాడు.

పై వాక్యాలలోని గీత గీసిన పదాలు రవి, రాగిణి, పిల్లలు, రైతు చేసిన పనులను తెలుపుతున్నాయి. ఇట్లా పనిని తెలియచేసే మాటలను "**క్రియలు**" అంటారు.

**(ఆ) 4, 5 పాఠాలలోని క్రియలను రాయండి.**

______________ ______________ ______________

______________ ______________ ______________

## V. ప్రాజెక్టు పని



అందమైన ప్రదేశాల చిత్రాలను సేకరించి చార్టుపై అంటించండి, ప్రదర్శించండి.